## RCS చాట్

**Jibe Mobile Ltd. (“Jibe Mobile”)**
70 Sir John Rogerson’s Quay, Dublin 2, Ireland
https://support.google.com/

మార్చి 16, 2023న అప్‌డేట్ అయ్యింది
ఇంతకు ముందు ఉన్న వెర్షన్ అమలులోకి వచ్చిన తేదీ: డిసెంబర్ 21, 2020

### ఒప్పంద సారాంశం

- EU చట్టం ప్రకారం, మా సర్వీస్ ఆఫర్‌లో భాగంగా అందించబడే ప్రధానమైన అంశాలను ఈ ఒప్పంద సారాంశం వివరిస్తుంది[1].
- వివిధ సర్వీస్ ఆఫర్‌లను పోల్చి చూడటంలో మీకు సహాయపడుతుందనే ఉద్దేశంతో దీన్ని రూపొందించాం.
- మా సర్వీస్ ఆఫర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం, ఇతర డాక్యుమెంట్‌లలో అందుబాటులో ఉంది.

### సర్వీస్‌లు

Messages by Google యూజర్‌లకు RCS చాట్, అప్‌గ్రేడ్ చేసిన, ఇంకా అత్యుత్తమైన మెసేజింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది. RCS చాట్ మెసేజ్‌లను పంపించడానికి ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం అవుతుంది. తగినంత నైపుణ్యాన్ని ఉపయోగించి, చాలా శ్రద్ధతో RCS చాట్‌ను Jibe Mobile అందిస్తోంది, అయితే సర్వీస్ నాణ్యత విషయంలో, కనీస నాణ్యత ఫలానా స్థాయిలో ఉంటుందనే హామీని ఇక్కడ ఇవ్వట్లేదు.

### ధర

RCS చాట్ అనేది ఉచితంగా లభ్యమవుతుంది, దాన్ని ఉపయోగించాలంటే మీరు Jibe Mobile సర్వీస్ నియమాలను (ఇవి https://jibe.google.com/policies/terms/ లింక్‌లో అందుబాటులో ఉంటాయి), ఇంకా Google సర్వీస్ నియమాలను (ఇవి https://policies.google.com/terms లింక్‌లో అందుబాటులో ఉంటాయి) పాటించాల్సి ఉంటుంది.

### వ్యవధి, రీ-యాక్టివేషన్, ఇంకా రద్దు

మీరు సైన్ అప్ చేసిన వెంటనే RCS చాట్‌ను ఉపయోగించవచ్చు. RCS చాట్‌ను మీరు తప్పనిసరిగా నిర్ణీత సమయం పాటు ఉపయోగించాలనే షరతు ఏమీ లేదు, ఏ సమయంలోనైనా మీరు దాన్ని ఉపయోగించడం ఆపివేయవచ్చు.

### వైకల్యాలు ఉన్న ఎండ్ యూజర్‌లకు అందుబాటులో ఉన్న ఫీచర్‌లు

మీరు RCS చాట్‌తో స్క్రీన్ రీడర్‌ను ఉపయోగించవచ్చు. మరిన్ని వివరాలు https://support.google.com/messages/answer/6105764?hl=en లింక్‌లో అందుబాటులో ఉన్నాయి.

### ఇతర సంబంధిత సమాచారం

[1] యూరోపియన్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ కోడ్‌ను ఏర్పాటు చేసిన, యూరోపియన్ పార్లమెంట్, అలాగే డిసెంబర్ 11 2018 నాటి కౌన్సిల్ రూపొందించిన డైరెక్టివ్ (EU) 2018/1972లోని ఆర్టికల్ 102(3) (OJ L 321, 17.12.2018, 36వ పేజీ).

కస్టమర్ సపోర్ట్ విభాగం: RCS చాట్ విషయంలో సహాయం ఏమైనా అవసరమైనా, ఇంకా సపోర్ట్ ఏమైనా కావాలన్నా, అవి https://support.google.com/ లింక్‌లో అందుబాటులో ఉంటాయి.
వివాదాలు: మీ దేశంలో ఉండే చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా, https://ec.europa.eu/consumers/odr/main/?event=main.adr.show2 లింక్‌లో లిస్ట్ చేయబడి ఉండే, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార ప్రక్రియను అందించే ప్రొవైడర్‌కు కానీ, లేదా ఇతర ప్రొవైడర్‌కు కానీ మీరు ఫిర్యాదు చేయవచ్చు. మరిన్ని వివరాలు, Google సర్వీస్ నియమాలలో అందుబాటులో ఉన్నాయి.
సెక్యూరిటీ సంబంధిత సంఘటనలు: సెక్యూరిటీ లేదా గోప్యత సంబంధిత ఈవెంట్‌లను ఆలస్యం లేకుండా వెనువెంటనే గుర్తించి, ప్రతిస్పందించడానికి, Jibe Mobile కచ్చితమైన 24/7 ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది. మీ ఆన్‌లైన్ సెక్యూరిటీని మేనేజ్ చేయడంలో మీకు సహాయపడటానికి, Jibe Mobile ఒక సెక్యూరిటీ చెక్‌లిస్ట్‌ను కూడా అందిస్తుంది.
వ్యక్తిగత డేటా: RCS చాట్‌కు సైన్ అప్ చేయడానికి, మీ ఫోన్ నంబర్‌ను మీరు అందించాల్సి ఉంటుంది. మీరు RCS చాట్‌ను ఉపయోగించేటప్పుడు, Jibe Mobile సేకరించే వ్యక్తిగత డేటా గురించి మరింత సమాచారాన్ని Google గోప్యతా పాలసీ (ఇది https://policies.google.com/privacy లింక్‌లో అందుబాటులో ఉంది) అందిస్తుంది. మీకు, అలాగే Jibe Mobileకు మధ్య ఉన్న ఒప్పందంలో కానీ, లేదా ఈ సారాంశంలో కానీ Google గోప్యతా పాలసీ భాగం కాదు.